పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



పద్మారావుకు మద్దతుగా రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ముఠా జైసింహ, వై.శ్రీనివాస్‌రావు

బీఆర్‌ఎస్‌ గ్రేటర్‌ యూత్‌ నేత ముఠా జైసింహ

ముషీరాబాద్‌: సికింద్రాబాద్‌ పార్లమెంటు నియోజకవర్గం బీఆర్‌ఎస్‌ పార్టీ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్‌ గ్రేటర్‌ యువజన కమిటీ సీనియర్‌ నాయకుడు ముఠా జైసింహ పేర్కొన్నారు. మంగళవారం ముషీరాబాద్‌లోని ఆర్యవైశ్య భవన్‌లో భోలక్‌పూర్‌ డివిజన్‌ బీఆర్‌ఎస్‌ కమిటీ ఆధ్వర్యంలో పద్మారావుగౌడ్‌కు మద్దతుగా రూపొందించిన ఉర్దూ కరపత్రాన్ని ముఠా జైసింహ ఆవిష్కరించారు. మైనార్టీలంతా బీఆర్‌ఎస్‌ వైపే ఉన్నారని, కాంగ్రెస్‌ అభ్యర్థి దానం నాగేందర్‌కు పొరపాటున ఓటు వేస్తే ఆయన అధికార దాహంతో బీజేపీలో చేరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో భోలక్‌పూర్‌ డివిజన్‌ బీఆర్‌ఎస్‌ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, ఎన్నికల ఇన్‌చార్జీలు దీన్‌దయాళ్‌రెడ్డి, సయ్యద్‌ అస్లాం, పార్టీ సీనియర్‌ నేతలు రెబ్బ రామారావు, బింగి నవీన్‌, మైనార్టీ కమిటీ రాష్ట్ర నాయకులు షరీఫ్‌, రహీం, జహీరుద్దీన్‌, సమర్‌, డివిజన్‌ మాజీ అధ్యక్షులు మహ్మద్‌ అలీ, డివిజన్‌ ఉపాధ్యక్షులు శంకర్‌గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేటలో ఎమ్మెల్యే కాలేరు ప్రచారం


ప్రచారంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌

అంబర్‌పేట: అంబర్‌పేట నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌ పార్టీ పార్లమెంట్‌ ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధిస్తామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ తెలిపారు. మంగళవారం బాగ్‌ అంబర్‌పేట డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్‌ పద్మా వెంకట్‌రెడ్డితో కలిసి పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి బీఆర్‌ఎస్‌కు ఓటేయాలని కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు అంబర్‌పేట నియోజకవర్గం నుంచి మెజార్టీ అందిస్తే మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, కోట్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు క్రిస్టియన్ల మద్దతు



క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న అనిల్‌థామస్‌ తదితరులు

అనిల్‌థామస్‌

ముషీరాబాద్‌: పార్లమెంట్‌ ఎన్నికల్లో సికింద్రాబాద్‌ కాంగ్రెస్‌ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌కు క్రిస్టియన్‌లందరూ మద్దతు పలకాలని ఏఐసీసీ నేషనల్‌ జాతీయ మైనార్టీ వైస్‌ చైర్మన్‌ అనిల్‌థామస్‌ పిలుపునిచ్చారు. మంగళవారం బాకారంలోని వెస్లీ గ్రౌండ్‌లో జరిగిన క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశంలో స్టేట్‌ క్రిస్టియన్‌ ఫైనాన్స్‌ కార్పొరేషన్‌ చైర్మన్‌ దీపక్‌జాన్‌, సీనియర్‌ కాంగ్రెస్‌ నేతలు నంగెళ్లి జగదీష్‌, నాగభూషణం, మాజీ కార్పొరేటర్‌ ఆర్‌.కల్పనయాదవ్‌, మాజీ ఎమ్మెల్యే క్రిస్టినా లాజరస్‌ తదితరులు ప్రసంగించారు. నిర్వాహకులు ఫిరంగి ప్రసాద్‌, గండి శ్రావణ్‌, జి.స్వరూప, డెవిడ్‌, నవీన్‌, అభి, బెటీనా తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమికి దళితులు మద్దతివ్వాలి

టీపీసీసీ ఎస్సీ సెల్‌ నేతలు

ముషీరాబాద్‌: డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ రాసిన రాజ్యాంగ పరిరక్షణ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల కొనసాగింపు కోసం ఇండియా కూటమికి రాష్ట్రంలోని దళితులంతా మద్దతు ఇవ్వాలని టీపీసీసీ ఎస్సీ సెల్‌ నేతలు పిలుపునిచ్చారు. మంగళవారం అడిక్‌మెట్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ ఎస్సీ సెల్‌ నేతలు జి.ఎన్‌.కేశవ్‌, గజ్జెల సూర్యనారాయణ, శివప్రసాద్‌, జగన్‌, పులి రాజు మాట్లాడుతూ దేశంలోని అసమానతలు తొలగిపోయే వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ అంబేడ్కర్‌ రూపొందించారని అన్నారు. కేంద్రంలో ఈసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిజర్వేషన్లు ఎత్తి వేస్తామని చెబుతోందని పేర్కొన్నారు. సికింద్రాబాద్‌ పార్లమెంట్‌ కాంగ్రెస్‌ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించాలని వారు కోరారు.

నియామకం


కృష్ణారావు

కాచిగూడ: సికింద్రాబాద్‌ మహంకాళి జిల్లా బీజేపీ రిటైర్డ్‌ ఎంప్లాయీస్‌ సెల్‌ కన్వీనర్‌గా ఆర్‌.కృష్ణారావును నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌ గౌడ్‌ నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరేంద్రమోదీని మరోసారి ప్రధానిగా, సికింద్రాబాద్‌ పార్లమెంట్‌ నుంచి కిషన్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

రైలు ఢీకొని జీహెచ్‌ఎంసీ స్వీపర్‌ మృతి

కాచిగూడ: రైలు ఢీకొని జీహెచ్‌ఎంసీ స్వీపర్‌ మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్‌ ఎల్లప్ప వివరాల ప్రకారం..బడిచౌడి ప్రాంతానికి చెందిన నరసమ్మ (55) జీహెచ్‌ఎంసీలో స్వీపర్‌గా పని చేస్తుంది. మంగళవారం ఉప్పుగూడ–ఫలక్‌నుమా రైల్వే స్టేషన్ల మధ్య పట్టాల వెంట నడుచుకుంటూ వెళ్తుండగా వెనుకనుంచి వచ్చిన రైలు ఢీకొట్టడంతో మృతి చెందింది.


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

రేపు యాదవ సమ్మేళనం

కాచిగూడ: యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన అంబర్‌పేట, బతుకమ్మ కుంట గ్రౌండ్స్‌లో యాదవ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు బీజేపీ ఓబీసీ మోర్చా హైదరాబాద్‌ సెంట్రల్‌ జిల్లా అధ్యక్షుడు సి.వినోద్‌ యాదవ్‌, సంఘం అధ్యక్షుడు సి.నందకిషోర్‌ యాదవ్‌ తెలిపారు. ఈ మేరకు కాచిగూడ చెప్పల్‌బజార్‌లో యాదవ సంఘం సమ్మేళనం కరపత్రాలను ఆవిష్కరించారు.

గాంధీనగర్‌లో వాన ఇక్కట్లు


అరుంధతినగర్‌లో మోకాలిలోతు నీరు చేరిన దృశ్యం

చిక్కడపల్లి: నగరంలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి గాంధీనగర్‌ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మోకాలిలోతు వరదనీరు చేరింది. వివేక్‌నగర్‌, చిక్కడపల్లిలో అయిదు గంటలుగా కరెంట్‌లేక స్థానికులు ఇబ్బంది పడ్డారు. ఒక పక్క వర్షం, మరో వైపు చిమ్మచీకట్లతో ప్రజలు ఇక్కట్లకు గురయ్యారు. ఎన్ని సార్లు సంబంధిత అధికారులకు ఫోన్లు చేసినా లిఫ్ట్‌ చేయకపోవడం గమనార్హం. విద్యుత్‌ అధికారులు వెంటనే స్పందించి కరెంటను పునరుద్ధరించాలని వివేక్‌నగర్‌ పీపుల్స్‌ కాలనీ అధ్యక్షుడు గంగరాజు కోరారు. హుస్సేన్‌సాగర్‌ కాలువలోకి వర్షపు వరదనీరు వెళ్ళే విధంగా అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో చిన్న వర్షం పడినా కూడా బస్తీలో నీరు నిలిచిపోతుందని బస్తీ అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్‌యాదవ్‌ ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని బస్తీవాసులు కోరుతున్నారు.

కౌన్‌ బనేగా.. సికింద్రాబాద్‌షా

జోరందుకున్న బూత్‌ కమిటీ సభ్యుల ఇంటింటి ప్రచారం

- లష్కర్‌లో వేడెక్కిన రాజకీయం
- అంతర్గత ప్రచారాలకు శ్రీకారం
- ప్రతినిధులకు నగదు, నజరానాలు



సికింద్రాబాద్‌: పార్లమెంట్‌ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో లష్కర్‌లో రాజకీయ సందడి ఊపందుకుంది. ఒకవైపు ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల అధికారులు ఏర్పాట్లు విస్తృతం చేస్తుండగా, ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు అంతర్గత ప్రచారాలకు సమాయత్తం అవుతున్నారు. రాజకీయ పార్టీల నాయకులు బూత్‌ కమిటీల ప్రతినిధులను నియమించుకుని తమకు అనుకూలంగా ఓటింగ్‌ చేయించుకునేందుకు కసరత్తు చేస్తున్నాయి. సికింద్రాబాద్‌ అసెంబ్లీ సెగ్మెంట్‌ పరిధిలోని మూడు ప్రధాన రాజకీయ పార్టీలు బూత్‌కమిటీల ద్వారా తమ బూత్‌లెవల్‌ కార్యాచరణలు అమలులోకి తెచ్చాయి. బూత్‌ కమిటీ ప్రతినిధుల ద్వారా ఓటర్లను ప్రసన్నం చేసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రెండ్రోజులుగా డివిజన్ల వారీగా ఆయా డివిజన్ల నాయకులు ఎన్నికల ప్రచారాలు ముమ్మరం చేసుకుంటున్నారు. పలువురు కార్యకర్తలు, నాయకులు ర్యాలీగా వెళ్లి పోల్‌చీటీలు అందించడం, నమూనా ఓటింగ్‌ మెషిన్‌లను చూపిస్తూ అభ్యర్థుల గుర్తులను ఓటర్లకు వివరిస్తున్నారు.

నగదు, నజరానాల అందజేత

బూత్‌ల వారీగా ఇక్కడి మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు కమిటీలను ఏర్పాటు చేసుకున్నారు. సికింద్రాబాద్‌ నియోజకవర్గంలో 220 పోలింగ్‌ బూత్‌లు ఉండగా ఒక్కో బూత్‌కు 15 నుంచి 30 వరకు వీలున్నంత మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేసుకున్నారు. కమిటీ ప్రతినిధుల ద్వారా అంతర్గత ప్రచారాలకు అభ్యర్థులు శ్రీకారం చుట్టారు. ఇంటింటికీ వెళ్తా బూత్‌కమిటీ సభ్యులు ఓటర్లను నేరుగా కలుస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అదే పనిలో ఉంటున్నారు. బూత్‌ కమిటీ సభ్యులకు రాజకీయ పార్టీల అభ్యర్థులు నగదు నజరానాలు అందిస్తున్నందున కమిటీలో చేరేందుకు ఆయా ప్రాంతాల యువకులు తీవ్రంగా పోటీ పడుతున్నారు.

విస్తృతంగా సమావేశాలు..

నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా యువకులు, మహిళలు, కుల సంఘాలతో ఇబ్బడి ముబ్బడిగా సమావేశాలు అన్ని పార్టీల ఎన్నికల కార్యాలయాల్లో జరుగుతున్నాయి. సికింద్రాబాద్‌ నియోజకవర్గంలో ఐదు మున్సిపల్‌ డివిజన్లు ఉన్నాయి. కొందరు అభ్యర్థులైతే పురుషులు, మహిళలకు వేర్వేరుగా బూత్‌ కమిటీలు నియమించి వారి ఖర్చులను భరిస్తున్నారు. నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసుకున్న ఎన్నికల కార్యాలయాల్లో ఆయా సంఘాల సభ్యులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఓటరు జాబితా ఆధారంగా వారి ఓటర్ల నివాసాల్లోకి వెళ్లడం, పోల్‌చీటీలు అందించడం, గుర్తులు తెలియజెప్పడం...తమ పార్టీకి ఓటు వేయించుకునే విధంగా నచ్చజెప్పడం బూత్‌ కమిటీ సభ్యుల విధులు. బూత్‌ కమిటీ సభ్యులకు ఉదయం టిఫిన్‌, మధ్యాన్నం భోజనం అందించడంతోపాటు రోజువారీ ఖర్చులకోసం డబ్బు అందించే కేంద్రాలుగా ఎన్నికల కార్యాలయాలు పనిచేస్తున్నాయి.

సందడే సందడి..

ఎన్నికల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలో ఎక్కడ చూసినా రాజకీయ సందడి కనిపిస్తుంది. ప్రధాన రహదారుల్లోని ఆయా రాజకీయా పార్టీల ఎన్నికల కార్యాలయాల ముందు వందలాది మంది కార్యకర్తలు బారులు తీరుతున్నారు. ఇరువైన రహదారుల్లోని ఎన్నికల కార్యాలయాల ముందు వివిధ పార్టీల జెండాలతో కూడిన వాహనాలు, గుంపులు గుంపులుగా ఉంటున్న కార్యకర్తలతో రాజకీయ సందడి నెలకొంది. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు అన్ని ఎన్నికల కార్యాలయాలను సందర్శిస్తూ అంతర్గత ప్రచార సరళిని సమీక్షిస్తున్నారు.

సైబర్‌ సెక్యూరిటీ కోర్సుల్లో దరఖాస్తుల ఆహ్వానం

కాచిగూడ: ఉద్యోగ ఉపాధి అవకాశాలు గల సైబర్‌ సెక్యూరిటీ కోర్సుల్లో శిక్షణకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు నేషనల్‌ అకాడమీ ఆఫ్‌ సైబర్‌ సెక్యూరిటీ సంస్థ డైరెక్టర్‌ డాక్టర్‌ విమలారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సుల్లో చేరడానికి ఇంటర్‌, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్‌, పాలిటెక్నిక్‌, డిప్లొమా అభ్యర్థులు అర్హులని ఆసక్తిగల వారు ఈ నెల 15వ తేదీ లోగా ఆన్‌లైన్‌ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 7893141797 లేదా www.nacsindia.org వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

కాంగ్రెస్‌, బీఆర్‌ఎస్‌లు తోడుదొంగలు

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్‌.విశ్వం


కార్నర్‌ మీటింగ్‌లో మాట్లాడుతున్న విశ్వం

ముషీరాబాద్‌: కాంగ్రెస్‌, బీఆర్‌ఎస్‌లు తోడుదొంగలని ఈ రెండు పార్టీలకు ఓటు వేస్తే ప్రజలు ఐదేండ్లు మోసపోతారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్‌.విశ్వం అన్నారు. మంగళవారం ముషీరాబాద్‌లోని శివాలయం చౌరస్తా వద్ద బీజేపీ కార్నర్‌ మీటింగ్‌ నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్‌.విశ్వం మాట్లాడుతూ సికింద్రాబాద్‌ పార్లమెంట్‌ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి ఐదేండ్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్దే ధ్యేయంగా పని చేశారన్నారు. మరోసారి కిషన్‌రెడ్డిని గెలిపిస్తే ముషీరాబాద్‌లో నెలకొన్న జటిలమైన సమస్యల పరిష్కారానికి కావాల్సిన నిధులను విడుదల చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భోలక్‌పూర్‌ డివిజన్‌ బీజేపీ అధ్యక్షుడు రవికుమార్‌, మీడియా సెల్‌ ఇన్‌చార్జీ విజ్జి కనకేష్‌కుమార్‌, మహంకాళి జిల్లా దళితమోర్చా ఉపాధ్యక్షుడు కృష్ణ, అధికార ప్రతినిధి చంద్రమోహన్‌, నాయకులు నిత్యనంద్‌, రాజేష్‌, జమాల్‌పురి నందు, ప్రభాకర్‌ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న డాక్టర్‌ ఎస్‌.గౌతంరావు

కాచిగూడ: దేశ భావితరాల భవిష్యత్‌కు ప్రధాని నరేంద్రమోదీ గ్యారంటీ అని బీజేపీ హైదరాబాద్‌ సెంట్రల్‌ జిల్లా అధ్యక్షుడు డాక్టర్‌ ఎస్‌.గౌతంరావు అన్నారు. వివిధ పార్టీలకు చెందిన పలువురు మంగళవారం బీజేపీలో చేరగా వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గౌతంరావు మాట్లాడుతూ.. సికింద్రాబాద్‌ పార్లమెంట్‌ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కిషన్‌రెడ్డి గ్యారంటీ అన్నారు. ప్రజలంతా నరేంద్రమోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, అందుకే బీజేపీలోకి చాలా మంది వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నవీష్‌, బాబురావు, ఉపేందర్‌, శ్రీనివాస్‌, సంతోష్‌, విక్కీ, రవీందర్‌ గౌడ్‌, కేసరి నర్సింగ్‌ యాదవ్‌, రాంచందర్‌, దామోదర్‌ నాయుడు, రవీందర్‌, ఖాజా పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం


గాంధీనగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్‌ పావని వినయ్‌కుమార్‌

చిక్కడపల్లి: సికింద్రాబాద్‌ పార్లమెంట్‌ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌ రెడ్డి గెలుపు ఖాయమని గాంధీనగర్‌ కార్పొరేటర్‌ ఎ.పావని వినయ్‌ కుమార్‌ అన్నారు. మంగళవారం గాంధీనగర్‌లో కిషన్‌రెడ్డికి మద్దతుగా ఆమె ఇంటింటి తిరిగి ఓటర్లకు బొట్టుపెట్టి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు ఎ.వినయ్‌కుమార్‌, సురేష్‌, మురళీ మోహన్‌, మితేష్‌, సుధాకర్‌, శ్రీనివాస్‌, మునీందర్‌, శ్రీచరణ్‌ తదితరులు పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్యకు నివాళి


నివాళులర్పిస్తున్న నాయకులు

కాచిగూడ: ఉమ్మడి ఏపీ సీఎం దామోదరం సంజీవయ్య వర్ధంతి సందర్భంగా సంజీవయ్య పార్క్‌లోని సంజీవయ్య మెమోరియల్‌ సమాధి వద్ద మంగళవారం అంబర్‌పేటకు చెందిన కాంగ్రెస్‌ పార్టీ నేతలు, కార్యకర్తలు నివాళులర్పించారు. కాంగ్రెస్‌ పార్టీ సీనియర్‌ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు, జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్‌ దిడ్డి రాంబాబు సంజీవయ్య సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.

25న అన్నమయ్య జయంతి ఉత్సవాలు


వివరాలు వెల్లడిస్తున్న వసుధామూర్తి

నల్లకుంట: శ్రీ సాయి కృతి మ్యూజిక్‌ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 25న తాళ్లపాక అన్నమయ్య 616వ జయంతి ఉత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అకాడమీ డైరెక్టర్‌ గౌరీభట్ల వసుధామూర్తి చెప్పారు. మంగళవారం నల్లకుంటలోని అకాడమి కార్యాలయంలో ఆమె జయంతి ఉత్సవాల వివరాలు వెల్లడించారు. మాదాపూర్‌లోని శిల్పారామం హంపీ థియేటర్‌లో సాయంత్రం 5 గంటలకు ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. వినూత్న రీతిలో 100 మంది సంగీత, నృత్య కళాకారులతో 'సామూహిక సంకీర్తన' నృత్యరూపకం ఉంటుందన్నారు.

కేటీఆర్‌ రోడ్‌షోకు తరలిన బీఆర్‌ఎస్‌ నేతలు


రోడ్‌ షోకు వెళ్తున్న కార్యకర్తలు

కాచిగూడ: సికింద్రాబాద్‌ పార్లమెంట్‌ బీఆర్‌ఎస్‌ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కేటీఆర్‌ రోడ్‌షోకు కాచిగూడ నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు. కాచిగూడ బీఆర్‌ఎస్‌ పార్టీ కార్యాలయం వద్ద నుంచి కార్యకర్తలు ఓంప్రకాష్‌ యాదవ్‌, ఎర్ర భీష్మదేవ్‌, దాత్రిక్‌ నాగేందర్‌ బాబ్జీ, శేషు, మహేష్‌, సునిల్‌, బబ్లు సింగ్‌, రాజేష్‌, ఆంటో, శ్రీధర్‌ గౌడ్‌, దినేష్‌ ర్యాలీగా వెళ్లారు.

'దానం' గెలుపుతోనే నగరాభివృద్ధి



కాచిగూడ: ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకొని రాహుల్‌ గాంధీ నేతృత్వంలో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని నగర కాంగ్రెస్‌ ప్రధాన కార్యదర్శి మహేష్‌ యాదవ్‌, మహిళా కాంగ్రెస్‌ రాష్ట్ర నాయకురాలు దేవిరెడ్డి విజితారెడ్డి అన్నారు. మంగళవారం కాచిగూడ డివిజన్‌ చెప్పల్‌బజార్‌, కుత్బిగూడ, నింబోలిఅడ్డ, లింగంపల్లి తదితర ప్రాంతాల్లో ప్రచారం చేస్తూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ పార్టీ ఎప్పుడూ క్రమశిక్షణను ఉల్లంఘించదన్నారు. సికింద్రాబాద్‌ ఎంపీ అభ్యర్థి దానం గెలుపుతోనే హైదరాబాద్‌ నగరం అభివృద్ధి చెందుతుందన్నారు. గత ఐదేళ్లపాటు సికింద్రాబాద్‌ ఎంపీగా ఉన్న కిషన్‌ రెడ్డి ఏ ఒక్కరోజు కూడా ఏ ప్రాంతంలో కూడా అభివృద్ధి చేయలేదన్నారు. దానం విజయాన్ని ఎవరూ ఆపలేరని, ప్రజల మద్దతుతో ఆయన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

దానంకు మద్దతుగా ఇంటింటి ప్రచారం



అంబర్‌పేట: సికింద్రాబాద్‌ పార్లమెంటు కాంగ్రెస్‌ అభ్యర్థి దానం నాగేందర్‌ గెలుపు కోసం ఆపార్టీ శ్రేణులు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. మంగళవారం బాగ్‌ అంబర్‌పేటలో ఆ పార్టీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంబర్‌పేటలోని జామేజా మసీదు, పోచమ్మ బస్తీ, ఎరుకల బస్తీ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి కరపత్రాలు అందించారు. ఈ ప్రచారంలో శంభూల శ్రీకాంత్‌గౌడ్‌, శంభూల ఉషాశ్రీకాంత్‌గౌడ్‌, గడ్డం శ్రీధర్‌గౌడ్‌, వెంకటేష్‌గౌడ్‌, కోట్ల కిరణ్‌, మహేందర్‌, సుధాకర్‌ పాల్గొన్నారు.

మున్నూరుకాపు అభ్యర్థులను గెలిపించండి


పిల్లి శ్రీనివాస్‌ రావు

కాచిగూడ: లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న మున్నూరుకాపు అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్‌ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయంగా వెనుకబడిన మున్నూరుకాపులు సంఘటితమై రాజ్యాధికారం దిశగా అభ్యర్థును గెలిపించుకోవాలన్నారు. ఆయా పార్టీల నుంచి మున్నూరుకాపులు గెలిస్తే మున్నూరుకాపుల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మున్నూరుకాపు అభ్యర్థులు పోటీ చేస్తున్న పార్లమెంట్‌ స్థానాల్లో మహాసభ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేస్తూ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

సత్కారం

అంబర్‌పేట: పార్లమెంట్‌ ఎన్నికల ప్రచారం కోసం రాష్ట్రానికి వచ్చిన రాజస్థాన్‌ ముఖ్యమంత్రి భజన్‌లాల్‌ శర్మకు అంబర్‌పేటకు చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు జైకుమార్‌ స్వాగతం పలికి ఆయనను శాలువాతో సత్కరించారు.

FORMAT C-1

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawals of candidate and upto two days before the date of poll (for candidate to publish in Newspapers,TV)

Declaration about criminal Cases.

(As per the judgment date 25th September, 2018 of Hon'ble Supreme Court in Wp (Civil No. 536) of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr.)

Name and address of the Candidate: **PADMA RAO.T, H.No. 7-2-252/4, Ashok Nagar, Takara Basthi, Secunderabad - 500003.**

Name of political party: **BHARAT RASHTRA SAMITHI**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **GENERAL ELECTIONS TO HOUSE OF PEOPLE (LOKSABHA) 2024.**

* Name of Constituency: **08-SECUNDERABAD PARLIAMENT CONSTITUENCY**

I **PADMA RAO.T** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Cases	Case No. and dated	Satus of case (S)	Sections (s) of Acts concerned and brief description of offence (S)
1	XVII Additional Chief Metropolitan Magistrate	FIR No. 133/2024	Charge Sheet not Filed	188 IPC, 6gg of Hyderabad City Police Act.
2	XXII Additional Chief Metropolitan Magistrate	CC No: 323/2024	Not Framed	143,188,290 IPC R/W 149 IPC
3	X Additional Chief Metropolitan Magistrate	CC.No: 389/2024	Not Framed	188,171(H),171(F) R/W 34 IPC & SEC 21/76 of CP Act

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date (s) of order (s)	Description of offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
1	II Metropolitan Magistrate for Railways, Secunderabad. C.C.No.852 of 2012 Order Date: 23-11-2016	U/s 147 of Railway Act, all the accused persons pleaded guilty and the Hon'ble Court found their pleading guilty to be voluntary and accordingly convicted U/s 252 of CrPc however with regard to the quantum of sentence to be Imposed, the accused persons submitted that their guilty of offence out of anxiety for getting Telangana State and they never involved any offence and pleaded mercy to take lenient view hence Hon'ble court inclined to extended the benefit under the provisions of probation of offenders act and pleased to release accused persons A1 to A8 U/s 3 of Probation of Offenders act 1958.	Released U/s 3 of P.O. Act 1958, after due admonition
Nill	Nill	Nill	Nill
Nill	Nill	Nill	Nill

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

(PADMA RAO.T)
08- Secunderabad Parliament constituency.